599) ధన్యాసి

ప॥ నేనైతే నేమీ నెరగ నీకు నీవే బెదరేవు। తానే బయట బడేని తగని నీ చేతలు॥

చ॥ కొండవంటి దొర నిన్ను గోరి వెంగె మాడుదునా। దుండగము నీకు నీకే తోచీ గాకా।
అండకువచ్చి నీ గుట్టు అరయగ వచ్చితినా। వుండుండి నీకు నీవే వులికేవు గాక॥

చ॥ నడుమను నిన్ను జూచి నవ్వులు నవ్వితినా। వడి నీకు నీవే తలవంచేవు గాక।
వెడనీమేని చేతలు వెదకి చూచితినా। తడవి కప్పుక నీవే దాచేవు గాక॥

చ॥ నీవు గాగిలించుకోగా నేరము బెంచితినా। భావించ నీవే సిగ్గుపడేవు గాక।
యీవేళ శ్రీవేంకటేశ యిట్టె నన్ను గూడితివి। కోవిదుడవై రతిగొంకేవు గాకా॥